పాత నివేదికనే.. కొత్తగా

- ఏ ఒక్కరినీ విచారించలే..
- దాన్నే సర్కారుకు సమర్పించిన విచారణ సంఘం
- విచారణ సంఘం పేరుతో అనుకూల మీడియాకు లీకులు

హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ) : విద్యుత్తు కొనుగోళ్లు, థర్మల్ విద్యుత్తు ప్లాంట్లపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విద్యుత్తు విచారణ సంఘం నివేదిక పాత సీసాలో కొత్తసారా అన్న ఆరోపణలొస్తున్నాయి. ఈ నివేదిక ఆసాంతం పాత నివేదికే నా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో విచారణ సంఘం చైర్మన్‌గా ఉన్న జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి నివేదికనే కొత్త కమిషన్ ప్రభుత్వానికి సమర్పించినట్టు తెలుస్తున్నది. ఛత్తీస్‌గఢ్ విద్యుత్తు కొనుగోళ్లు, థర్మల్ ప్లాంట్ల నిర్మాణంపై తొలుత జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి విచారణ సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు తీర్పుతో జస్టిస్ నర్సింహారెడ్డి తప్పుకోగా, ఆయన స్థానంలో జస్టిస్ మదన్ బీ లోకూర్ అధ్యక్షతన మరో విచారణ సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే జస్టిస్ నర్సింహారెడ్డి నివేదికనే తీసుకుని, దానినే మదన్ బీ లోకూర్ సర్కారుకు సమర్పించినట్టుగా తెలుస్తున్నది. జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి గతంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటల్లో కేసీఆర్ సర్కారుకు వ్యతిరేకంగా నివేదిక ఇవ్వాలని ఆయన ముందే నిర్ణయించుకున్నారన్న అభిప్రాయం వ్యక్తమైందని, ఆయన ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యల ఆధారంగా విచారణ సంఘం నుంచి ఆయనను తప్పుకోవాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. మళ్లీ అదే నివేదికను జస్టిస్ మదన్ బీ లోకూర్ తిరిగి సమర్పించారు.

ఎవరినీ విచారించకుండానే!

జస్టిస్ మదన్ బీ లోకూర్ విద్యుత్తు విచారణ సంఘం ఏ ఒక్కరినీ ప్రత్యక్షంగా విచారించకుండానే ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. మూడు నెలల కాలంలో ఒక్కరంటే ఒక్కరినీ విచారణకు పిలవలేదు. ఎవరి నుంచీ వాంగ్మూలం తీసుకోలేదు. విచారణ సంఘమన్న తర్వాత సంబంధిత వ్యక్తులను విచారించాలి. న్యాయాన్యాలను పరిశీలించి పక్షపాతం లేకుండా నివేదిక సమర్పించాలి. కానీ ఇవేవీ లేకుండానే మదన్ బీ లోకూర్ విచారణ సంఘం ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. బీఆర్కే భవన్‌లో విచారణ సంఘ కార్యాలయం ఉండగా, మదన్ బీ లోకూర్ మూడు నెలల్లో 10 రోజులు కూడా కార్యాలయానికి రాలేదు. మొదట్లో కొద్దిరోజులు వచ్చి, కొన్ని దస్త్రాలను ఢిల్లీకి తీసుకెళ్లారు. ఆ తర్వాత రెండు నెలకు హైదరాబాద్ వచ్చి నివేదిక సమర్పించారు. ప్రభుత్వం ఈ నివేదికను ఇంతవరకు బయటపెట్టలేదు. కానీ క్యాబినెట్ సమావేశంలో చర్చ అంటూ తన అనుకూల మీడియాకు లీకుల మీద లీకులిస్తున్నది. ఆ మీడియా అవాస్తవాలను వండివారుస్తున్నది.



ప్రచారంలో ఉన్న ఆరోపణలు, వాటికి సంబంధించిన వాస్తవాలిలా ఉన్నాయి.

ఆరోపణ: కాలం చెల్లిన టెక్నాలజీతో కట్టిన భద్రాద్రి పవర్‌ప్లాంట్ కారణంగా రానున్న 25 ఏండ్ల పాటు రూ.9 వేల కోట్ల భారం పడనున్నది. సబ్ క్రిటికల్ ప్లాంట్ ఆగ్జిలరీ కన్జంప్షన్ (ప్లాంట్ సొంతంగా వినియోగించే కరెంట్), హీట్‌రేట్, నిర్వహణ ఖర్చులు రూ. 350 కోట్లు అదనం.

వాస్తవం: 2014 వరకు దేశంలో సబ్ క్రిటికల్ ప్లాంట్లపై నిషేధమేమీ లేదు. 2017 వరకు అమల్లో ఉండే పంచవర్ష ప్రణాళిక సైతం సబ్ క్రిటికల్ ప్లాంట్లు నిర్మించుకోవచ్చని స్పష్టంచేసింది. అయినా 2014 నాటికి దేశంలో 90 శాతం విద్యుత్తు ప్లాంట్లు సబ్ క్రిటికల్ టెక్నాలజీతోనే కట్టారు. ఎన్టీపీసీ ప్లాంట్లల్లో 90 శాతం సబ్‌క్రిటికల్ ప్లాంట్లే. ఒకటి, రెండు మాత్రమే సూపర్ క్రిటికల్ ప్లాంట్లున్నాయి. 2015 పారిస్ ఒప్పందంలో భారత్ చేరిన తర్వాతే సూపర్ క్రిటికల్ ప్లాంట్ల నిర్మాణం ప్రారంభమైంది. ఈ ప్లాంట్‌ను నవరత్న సంస్థ అయిన బీహెచ్‌ఈఎల్ నిర్మించింది. ఈ ప్లాంట్ నిర్మాణానికి కేంద్రం అన్ని రకాల అనుమతులిచ్చింది. అలాంటప్పుడు భారం ఎలా పడుతుందన్నది ప్రధాన ప్రశ్న!

ఆరోపణ: 1000 మెగావాట్ల తరలింపునకు పీజీసీఐఎల్ కారిడార్ బుకింగ్ చేసుకోగా, ఇందుకు రూ.635 కోట్లు చెల్లించారు. మరో 1000 మెగావాట్ల కారిడార్ రద్దు చేసుకున్నందుకు రూ.261 కోట్లు పరిహారం కింద చెల్లించాల్సి ఉండగా, ఇది అప్పిలేట్ అథారిటీ పరిధిలో ఉన్నది.

వాస్తవం : ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్తు తీసుకురావాలంటే డెడికేటెడ్ కారిడార్ అవసరం. ఈ కారిడార్ కోసం పీజీసీఐఎల్‌తో లైన్ ట్రాన్స్‌మిషన్ అగ్రిమెంట్ (ఎల్‌టీఏ) చేసుకోవాల్సి ఉన్నది. ఎల్‌టీఏ లేకుండా డెడికేటెడ్ లైన్‌ను పీజీసీఐఎల్ కేటాయించదు. పైగా పీజీసీఐఎల్ షరతుల ప్రకారం ఎవరి నుంచి విద్యుత్తు కొంటున్నారో వారితో చేసుకున్న పవర్ పర్చేజ్ అగ్రిమెంట్‌ను సైతం సమర్పించాలి. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ 2000 మెగావాట్ల కారిడార్‌ను బుక్‌చేసింది. కానీ 1000 మెగావాట్లకు సంబంధించి ఛత్తీస్‌గఢ్ నుంచి ఆశించిన మేరకు కరెంటు సరఫరా కాకపోవడంతో వెయ్యి మెగావాట్ల కారిడార్‌ను రద్దుచేశారు. ఈ రద్దు వల్ల విద్యుత్తు సంస్థలకు ఎలాంటి నష్టం జరగలేదు. దీనిపై అప్పిలేట్‌లో విచారణ జరుగుతున్నది.

ఆరోపణ: పిట్‌హెడ్ ప్లాంట్ల స్థానంలో బొగ్గు గనులకు దూరంగా యాదాద్రి పవర్ ప్లాంట్ కట్టడంతో ఏటా రూ.1,600 కోట్లు బొగ్గు రవాణాకే ఖర్చువుతున్నది.

వాస్తవం : పిట్‌హెడ్ ప్లాంట్లు కట్టినా లోడ్ డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌మిషన్ లాసెస్‌ను తగ్గించాలని, దక్షిణ తెలంగాణ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని కేసీఆర్ సర్కారు దామరచర్లను ఎంపికచేసింది. పైగా దామరచర్లలో 4 వేల మెగావాట్ల భారీ థర్మల్‌ప్లాంట్ నుంచి పెద్ద మొత్తంలో ఫ్లైయాష్ వెలువడుతుంది. దీని డిస్పోస్ పెద్ద సమస్య. దామరచర్ల సమీపంలోని సిమెంట్ పరిశ్రమలు ఈ ఫ్లైయాష్‌ను వాడుకునే వీలున్నది. దేశంలో కోల్ లింకేజీ లేకున్నా అనేక ప్రాంతాల్లో థర్మల్‌ప్లాంట్లు కట్టారు. ఉమ్మడి ఏపీలో బొగ్గు గనులకు దూరంగా ఉన్న ఆర్‌టీపీపీ, వీటీపీఎస్‌లను నిర్మించారు. జజ్జర్ (హర్యానా), గోవింద్ వాలా సాహెబ్ (పంజాబ్), రాయచూరు (కర్ణాటక), బళ్లారి (కర్ణాటక), మెట్టూరు (తమిళనాడు)ల్లో బొగ్గుగనులకు దూరంగా ఉన్నా థర్మల్‌ప్లాంట్లను నిర్మించారు. ఒకవేళ పిట్‌హెడ్ ప్లాంట్లు నిర్మించినా విద్యుత్తు సరఫరా వ్యవస్థల నిర్మాణ వ్యయం పెరుగుతుంది.

ఆరోపణ : కేసీఆర్ డిస్కంలను ఆర్థికంగా కుప్పకూల్చారు. ఆయన మెప్పుకోసం విద్యుత్తు సంస్థలు మునుగుతున్నా పట్టించుకోలేదు. రాబోయే 25 ఏండ్ల పాటు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి

వాస్తవం : కేసీఆర్ పదేండ్ల పాలనలో విద్యుత్తు విషయంలో అన్ని రకాల నిబంధనలను పాటించారు. ఎలక్ట్రిసిటీ యాక్ట్ -2003 ప్రకారం అన్ని రకాల అనుమతులు పొందారు. న్యాయ ప్రతిపత్తి గల విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) తీర్పులకు లోబడే సర్కారు వ్యవహరించింది. ఈఆర్సీ వెలువరించిన తీర్పులపై కావాలంటే ఎలక్ట్రిసిటీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు వెళ్లవచ్చు. కానీ అలా చేయలేదు. రెండు విచారణ సంఘాలను ఏర్పాటు చేసి, అనుకూలంగా నివేదికను తెప్పించుకున్నారు.

ఆరోపణ: ఛత్తీస్‌గఢ్ ఒప్పందంతో రూ. 3,642 కోట్ల నష్టం జరిగింది. అప్పట్లో కేరళలో యూనిట్ కరెంట్ రూ.3.60 కే లభించేది. కానీ, రూ.3.90 పెట్టి యూనిట్ కొన్నారు. ఆ తర్వాత ఇంధన సర్దుబాటు చార్జీల పేరిట యూనిట్‌ను రూ.4.50కు కొన్నారు. ఇక ఛత్తీస్‌గఢ్ వెయ్యి మెగావాట్ల కరెంట్ ఇవ్వలేదు. దీంతో ఓపెన్ మార్కెట్లో విద్యుత్తు కొనుగోలు చేయడంతో రూ.2 వేల కోట్ల నష్టం జరిగింది. చెల్లింపుల్లో జాప్యం కారణంగా వడ్డీలు, పెనాల్టీల రూపంలో రూ.750 కోట్లు చెల్లించారు.

వాస్తవం: దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కడా మిగులు విద్యుత్తు లేదు. తెలంగాణ ఏర్పడేనాటికే 2,700 మెగావాట్ల విద్యుత్తు లోటు ఉన్నది. ఏపీ నుంచి 1500 మెగావాట్లు, గ్యాస్ ఆధారిత ప్లాంట్ల నుంచి రూ.900 మెగావాట్ల విద్యుత్తు నిలిచిపోయింది. దీంతో మొత్తంగా తెలంగాణ 5 వేల మెగావాట్ల విద్యుత్తు లోటులో ఉన్నది. ఈ విద్యుత్తు సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకే తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో విద్యుత్తు కొనుగోలు ఒప్పందం చేసుకున్నది. ఈ ఒప్పందాన్ని ఇరురాష్ట్రాల ఈఆర్సీలు ఆమోదించాయి.

జనవరి 2 నుంచి టెట్ పరీక్షలు

షెడ్యూల్ విడుదల చేసిన విద్యాశాఖ

హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ): టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. పేపర్లవారీగా టెట్ పరీక్షల షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి బుధవారం విడుదల చేశారు. 2025 జనవరి 2 నుంచి 20 వరకు 20 సెషన్లల్లో ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి 11:30 గంటల వరకు సెషన్-1, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు సెషన్-2లో పరీక్షలు జరుగుతాయి. టెట్ పరీక్షల షెడ్యూల్‌ను https://schooledu.telangana.gov. in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు నర్సింహారెడ్డి తెలిపారు. 2,75,773 దరఖాస్తులు రాగా.. పేపర్-1కు 94,335, పేపర్-2కు 1,81,438 చొప్పున అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

జాతీయ ఉత్తమ సైన్స్ టీచర్‌గా రాజశేఖర్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రానికి చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు టీ రాజశేఖర్‌రావు జాతీయ ఉత్తమ సైన్స్ టీచర్ అవార్డుకు ఎంపికయ్యారు. రాజశేఖర్‌రావు నాగర్‌కర్నూల్ జిల్లా చిన్న మద్దనూరు పాఠశాలలలో జీవశాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. 2025 జనవరి 9-11 వరకు మధ్యప్రదేశ్‌లోని బుర్హాన్‌పూర్‌లో జరగనున్న ఐదవ భారతీయ సైన్స్ టెక్నో ఫెస్టియల్‌లో ఆయనకు అవార్డును అందజేస్తారు. రాజశేఖర్‌రావు గతంలో కూడా పలు అవార్డులు అందుకున్నారు.

ఎస్‌బీఐలో 13735 ఖాళీలు

డిగ్రీ ఉత్తీర్ణులకు అవకాశం

హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ): దేశంలోని అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో 13735 క్లర్క్ (జూనియర్ అసోసియేట్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. హైదరాబాద్ సర్కిల్‌లో 342 ఖాళీలు ఉన్నాయి. ఈ పోస్టులకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైనవారు అర్హులు. ఫైనల్ ఇయర్ పరీక్షలు రాస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వయస్సు 20- 28 ఏండ్ల మధ్య ఉండాలి. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను దాఖలు చేయడానికి చివరితేదీ జనవరి 7. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్: https://sbi.co.in చూడవచ్చు.

మూడేండ్లు వరదలు వచ్చినా బరాజ్‌లు తట్టుకున్నయి

కాళేశ్వరం కమిషన్ ఎదుట రజత్‌కుమార్ వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్18 (నమస్తే తెలంగాణ): 2019-2022 వరకు మూడేండ్లు వరదలు వచ్చినా బరాజ్‌లు తట్టుకున్నాయని, ఎక్కడా లోపాలు తలెత్తలేదని రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ విశ్రాంత సెక్రెటరీ రజత్‌కుమార్ కాళేశ్వరం కమిషన్ ఎదుట వెల్లడించారు. నిబంధనల ప్రకారమే బిల్లుల చెల్లింపులు కొనసాగాయని వివరించారు. కార్పొరేషన్ ద్వారా తీసుకున్న రుణాలను సొంత ఆదాయం సమకూరే వరకు ప్రభుత్వమే కట్టాల్సి ఉంటుందని తెలిపారు. కమిషన్ బుధవారం నిర్వహించిన విచారణకు రాష్ట్ర సాగునీటిపారుదలశాఖ విశ్రాంత సెక్రెటరీ రజత్‌కుమార్ హాజరయ్యారు. పలు అంశాలపై వారిని జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు.

రాష్ట్రంలో పెరిగిన చలి తీవ్రత

సిర్పూర్(యూ)లో అత్యల్పంగా 5.9 డిగ్రీలు నమోదు

15 జిల్లాలకు ఆరెంజ్, 17 జిల్లాలకు ఎల్లోఅలర్ట్

హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత మరింత పెరిగింది. అన్ని జిల్లాల్లో సాధారణం కంటే 3 డిగ్రీలు తక్కువగా, 15 జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సూర్యాపేట జిల్లా మినహా అన్ని జిల్లాల్లో 15 డిగ్రీ లోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యూ)లో కనిష్టంగా 5.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. హైదరాబాద్‌లో 11.9 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. చలి తీవ్రత అధికంగా ఉన్న 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 17 జిల్లాలకు ఐఎండీ అధికారులు ఎల్లోఅలర్ట్ జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రానున్న రెండు రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా మారడంతో ఏపీలో 3 రోజులు విస్తారంగా వర్షాలు కురుస్తాయని, తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయని స్పష్టంచేశారు.

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కుటుంబసభ్యుల పేరిట రిజిస్టర్ అయిన స్థలం

సీలింగ్ భూమి.. సమర్పయామి

మొదటిపేజీ తరువాయి...

తెలుస్తున్నది. కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం గ్రామ పరిధిలో అరికపూడి గాంధీ భార్య శ్యామలాదేవి, కూతురు నందిత, సోదరులు అరికపూడి కోటేశ్వర్‌రావు, అరికపూడి రాజేంద్రప్రసాద్, స్వర్ణకుమారి పేర్ల మీద 12 ఎకరాలు పట్టా చేయించారు. అనధికారికంగా మరో 30 ఎకరాలు కబ్జా పెట్టినట్టు స్థానికులు చెప్తున్నారు. అంతా కలిపి ఆ భూమి విలువ రూ.1000 కోట్ల మేరకు ఉంటుందని అంచనా.

ఇదీ చరిత్ర

గాజులరామారం గ్రామ రెవెన్యూ పరిధిలోని 307 సర్వే నంబర్‌లోని భూములు.. 1955 సేత్వార్ ప్రకారం.. మక్తా ఇనాం భూములు. దారుగహీబేగం సహేబా ఆ భూములకు ఇనాందారు. మొత్తం 441.32 ఎకరాలు. ఇనాం రద్దు చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 1955 జూలై 20 నుంచి ఈ భూములన్నీ ప్రభుత్వ ఆధీనంలోకి వెళ్లిపోయాయి. అప్పటినుంచి రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా కొనసాగుతున్నాయి. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ అమల్లోకి వచ్చాక 1977లో అప్పటి ప్రభుత్వం వీటిని ఖరీజ్‌ఖాతా అంటే సీలింగ్ మిగులుగా గుర్తించింది. ఇందులో 317.06 ఎకరాల భూమిని 307/1 సర్వే నంబర్ కింద సబ్ డివిజన్ చేసింది. ఇదే భూమిలో 238 ఎకరాలు, దానికి పక్కనే ఉన్న సర్వే నంబర్ 303లోని 33.11 ఎకరాలు మొత్తం కలిపి 272 ఎకరాలను 2007లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎస్ఎఫ్సీ)కి 99 ఏండ్లకు లీజుకు ఇస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఇది కాకుండా మరో 79 ఎకరాలను ప్రభుత్వం స్టోన్‌క్రషర్ల కోసం లీజుకు ఇచ్చింది. మరికొంత భూమిని నర్సింహారెడ్డి, మరి కొంతమంది కలిసి ఓఆర్‌సీ తీసుకున్నారు.

అరికెపూడి గాంధీ కన్ను

స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టోన్‌క్రషర్లకు లీజుకు ఇచ్చిన భూమి మీదనే ఎమ్మెల్యే గాంధీ కన్నేశారు. ఎస్ఎఫ్సీ అధికారులు తమ స్థలానికి ఎటువంటి ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడం కూడా ఆయనకు కలసివచ్చింది. ఈ భూముల మీదకి ఎమ్మెల్యే ముందుగా తన అనుచరులను పంపించారు. దాదాపు 42 ఎకరాలను కబ్జా పెట్టి తన ఆధీనంలోకి తీసుకున్నారు. పాత తేదీలతో దస్తావేజులు సంపాదించి, లీజు పొందిన క్రషర్ల యాజమాన్యం నుంచి భూమి విక్రయ పత్రాలు రాయించుకొని, వాటినే నోటరీ చేయించినట్టు తెలుస్తున్నది. వీటిని ఆధారంగా చేసుకొని 2022 డిసెంబర్ 18 నుంచి 2023 జూన్ 16 మధ్య కాలంలో తమ భార్య, బిడ్డ, సోదరుల పేర్ల మీద ఎనిమిది రిజిస్ట్రేషన్లు చేయించారు. అరెకపూడి శ్యామలాదేవి పేరు మీద 307/ఏ సర్వే నంబర్‌లో 2 ఎకరాలు, నందిత గాంధీ పేరు మీద 307/ఏ/2 సర్వే నంబర్‌లో 2 ఎకరాలు, అరికపూడి కోటేశ్వర్‌రావు పేరు మీద 307/ఏ/1 సర్వే నంబర్‌లో 1.20 ఎకరాలు, అరికపూడి ప్రవీణ్‌కుమార్ పేరు మీద 307/ఏ/4 సర్వే నంబర్‌లో 2 ఎకరాలు, అరికపూడి స్వర్ణకుమారి పేరు మీద 307/ఏ/5 సర్వే నంబర్‌లో 12 గుంటలు, అరికపూడి రాజేంద్రప్రసాద్ పేరు మీద 307/ఏ/3 సర్వే నంబర్‌లో 8 గుంటలు, దండమూడి సామ్రాజ్యం పేరు మీద 307/ఏ/6 సర్వే నంబర్‌లో 1 ఎకరం, 307/ఏ/7 సర్వే నంబర్‌లో 1 ఎకరం చొప్పున, మరో ఇద్దరు ఇతర వ్యక్తుల పేరు మీద 12 ఎకరాల భూమిని కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించారు. అప్పటి కుత్బుల్లాపూర్ తహసీల్దార్ సంజీవరావు ఈ రిజిస్ట్రేషన్ చేసినట్టు తెలుస్తున్నది. ఈ సర్వే నంబర్ అచ్చంగా రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు లీజుకు ఇచ్చిన భూమి. ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సీలింగ్ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారనే విషయం శాఖాపరమైన తనిఖీల ద్వారా తెలుసుకున్న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే రిజిస్ట్రేషన్ రద్దు చేసి, భూమిని కాపాడాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. దీంతో పట్టాదార్ పాసు పుస్తకాలు ఇష్యూ చేయకుండా రెవెన్యూ అధికారులు పక్కనపెట్టారు. తాజాగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అప్పటి అక్రమ రిజిస్ట్రేషన్‌ను అధికారికంగా గుర్తిస్తూ ఈ ఏడాది నవంబర్‌లో పట్టాదార్ పాసు పుస్తకాలు ఇచ్చింది. ఈ మేరకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వారికి పట్టాపుస్తకాలు వచ్చాయి. ఆ వెంటనే వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా(నాలా) మార్చాలని దరఖాస్తు చేసుకోవడంతో ఆగమేఘాల మీద ఆ భూమిని నాలాగా మార్చిడి చేశారు.

అది ముమ్మాటికీ ప్రభుత్వ భూమే

ఎమ్మెల్యే గాంధీ తనది అని చెప్పుకుంటున్న ఆ భూమి ముమ్మాటికీ ప్రభుత్వ భూమేనని తేలుస్తూ గతంలో కుత్బుల్లాపూర్‌లో పనిచేసిన సదానందం అనే సర్వేయర్ డిమార్కేషన్ చేసి, సరిహద్దులు గుర్తించి ప్రభుత్వానికి నివేదించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న మహిళా సర్వేయర్ కూడా అది ప్రభుత్వ భూమేనని తేల్చినట్టు సమాచారం. కానీ, విచిత్రంగా జిల్లా కలెక్టర్ మాత్రం లాండ్ సర్వే శాఖ నుంచి ఎలాంటి నిరూపణ పత్రాలు లేకుండానే పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చి, వ్యవసాయేతర భూమిగా మార్చిడి చేయడం గమనార్హం. ఇప్పటికే తన కబ్జాలో ఉన్న భూమిలో కొంతభాగం అనధికారికంగా ప్లాటు చేసి విక్రయించారనే ఆరోపణలున్నాయి. అధికారికంగా పట్టా పొందిన భూమిని మాత్రం ఒక కన్‌స్ట్రక్షన్ కంపెనీకి డెవలప్‌మెంట్ కోసం ఇచ్చినట్టు సమాచారం. ఈ భూమిలో హైరైజ్డ్ అపార్ట్‌మెంట్లు నిర్మించాలని నిర్ణయించినట్టు తెలుస్తున్నది. ఈ భూ బాగోతం మీద కుత్బుల్లాపూర్ తహసీల్దార్‌ను వివరణ కోరగా.. ప్రస్తుతానికి తన వద్ద రికార్డులు అందుబాటులో లేవని తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ జరిగింది కాబట్టి ఎవరి నుంచి ఎవరికి భూమి బదిలీ అయిందనే వివరాలు తన కార్యాలయంలో లేవని చెప్పారు.



ఆన్‌లైన్‌లో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కుటుంబసభ్యుల పేరిట రిజిస్టర్ అయినట్టు వివరాలు

సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.20,2.45,6.20,9.45
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15PM
విజేత 70 ఎ/సి - బోరబండ 2.00,9.00PM
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.00,6.00PM

AMB ఎఎంబి - గచ్చిబౌలి 9.55,1.10,7.20 తమిళ్: 10.05PM
PRASAD ప్రసాద్ - ఎస్.టీ.ఆర్.గార్డెన్స్ 9.00,2.20,10.35PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.00,10.25PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.40,4.00,11.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,4.30,7.15,11.00
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,7.35,10.50 తమిళ్: 4.15PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.10,4.40,7.15,11.10
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,1.00,4.30,11.00
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.05,4.20,7.25,10.50
PVR ప్రెస్టేజ్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.10,4.40,11.00PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.00,7.35,10.55PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.00,4.15,10.55PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 1.00,4.35,10.55PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 9.45,1.05,7.45 తమిళ్: 11.20PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 10.00,1.00,4.40,11.20

ఎఎఎ - అమీర్‌పేట్ 10.00,6.15,10.20తమిళ్: 4.30PM
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.00 1.05,7.45 తమిళ్: 11.15PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.00,7.35 తమిళ్: 11.10PM
Cinepolis సుధ - శాలిబండ 9.45,1.05,7.45 PM
Cinepolis టివిఎస్‌ఆర్ ఎ/సి - కొంపల్లి 12.45,7.25,11.15 తమిళ్: 7.00PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.10,4.05,11.05PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.15,1.40,7.25,10.50
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.30,12.50,2.55,6.20, 9.45 తమిళ్: 10.30PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.10,4.30,10.30PM
INOX సత్యవెన్నెక్లిస్ మాల్ - కవాడిగూడ 12.00,3.30,6.55,10.20
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.25,2.50,7.00,10.30
AMB ఎఎంఆర్ - మౌలాలి 12.30,7.30PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 12.30,7.30PM
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 7.00PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 11.30,2.00,8.00PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.15,12.45,7.35,10.40
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.20,1.40,4.35,7.20,10.15

లక్ష్మీకళ - మూసాపేట్ 2.30,6.15,9.30PM
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.00,1.00,7.35,10.40
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఏషియన్‌రాఖిక - కాప్రా 10.10,7.45, తమిళ్: 1.15PM
ASIAN సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.20,1.20,4.25,10.35
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.10,4.30,10.30PM
మిరజ్ ఎ/సి - ఐడిపిఎల్ 10.10,4.30,10.30PM
మిరజ్ ఎ/సి - చందానగర్ 10.10,4.30,7.00PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.00,10.10PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.00,10.10PM
MALTIPLEX విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
TIVOLI టివోలి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00PM
సినీమార్క్ - ఆర్.సి.పురం 10.25,1.40,4.30,7.40
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,6.15PM
JP జెపి ఎ/సి - చందానగర్ 10.20,1.